విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



మహిళల కోసమే మహాశక్తి: మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: తమ నేత చంద్రబాబు నాయుడు మహానాడులో, మహిళల కోసం మహాశక్తి కార్యక్రమాన్ని రూపొందించారని, మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. స్థానిక 49, 50 డివిజన్లలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో మాజీ మంత్రి నారాయణ, ఆయన సతీమణి రమాదేవిలు నిర్వహించారు. ఆ డివిజన్లో ప్రజలు వాళ్లకు ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. ఆ డివిజన్లో స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ మహాశక్తి కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతుండడం శుభసూచికమన్నారు. ప్రజా సంక్షేమం కోసం మార్పు తమ పార్టీతో మొదలైందన్నారు. మహానాడులో చంద్రబాబు మహిళల కోసం ప్రత్యేకంగా మహిళలకు సంక్షేమ పథకాలు, ప్రజల్లోకి తీసుకు పోవడమే మహాశక్తి కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే 18 నుండి 59 ఏళ్ల వయస్సున్న మహిళలకు నెలకు 1500 రూపాయలు అందిస్తామని భరోసా కల్పించాలన్నారు. చదువుకునే పిల్లల భవిష్యత్ కోసం ఏడాదికి 15 వేల రూపాయలు ఇవ్వనున్నారు. మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఇవ్వడంతో పాటు, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం తమ ప్రభుత్వం కల్పించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాపూరులో బ్రాందీ షాపులను వేరొక చోటికి మార్చండి: ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులో కోటూరు పాడుకి పోయే దారిలోనున్న బ్రాందీ షాపుల వల్ల గ్రామానికి పోయే ప్రజలకు ముఖ్యంగా మహిళలు ఇబ్బం దులకు గురౌవుతున్నారని ఆ షాపులను వేరే చోటుకు మార్చాలని ఎంఆర్ పిఎస్ జిల్లా అధికారి ప్రతినిధి గోవింద రంగయ్య తెలియజేసారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ రాపూరు నుండి కోటూరుపాడుకు వెళ్లే దారిలో రెండు బ్రాందీ షాపులు ఉన్నవి అక్కడ మద్యం సేవించిన మందుబాబులు దారిన వెళ్లే మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని స్కూల్‌కు వెళ్లే పిల్లల పట్ల కూడా అదేవిధంగా ప్రవర్తిస్తున్నారని రైల్వే బ్రిడ్జి దగ్గర మద్యం సేవించి ఆ సీసాలను పగలగొట్టి దార్లలో వేస్తున్నారని స్థానిక మహిళలు ఎమ్మార్పీఎస్ రాపూరు మండల అధ్యక్షులు మద్దూర్ శ్రీనివాసులు దృష్టికి తీసుకుని రాగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవింద రంగయ్య మాదిగతో కలిసి మహిళలు స్థానిక తహసిల్దార్ ప్రసాద్ దృష్టికి తీసు కెళ్లడం జరిగింది. తాహసిల్దార్ ఎక్సైజ్ శాఖ అధికారుల దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఆ రెండు బ్రాందీ షాపులను వేరొక చోటికి తరలించాలని వారు డిమాండ్ చేయడం జరిగిందని గోవింద రంగయ్య తెలియజేసారు. ఈ కార్యాక్రమంలో మద్దూర్ శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాపూరు మండల్ అధ్యక్షులు పాల్గోన్నారు.

ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కుట్టుశిక్షణా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పేద, బలహీన వర్గాల మహిళలకు చేయూత అందించడం, వారు ఆర్థికంగా నిలదొక్కుకోనేందుకు వీలుగా కందుకూరులో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క బ్యాచ్ కు రెండు నెలల చొప్పున నిరంతరంగా ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. అనంతరం సర్టిఫికెట్ తో పాటు ఉచితంగా కుట్టు మిషన్లు కూడా పంపిణీ చేస్తామని చెప్పారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారు మంగళగిరి నియోజకవర్గంలో స్త్రీశక్తి పేరుతో ఇలాంటి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని, అదే స్ఫూర్తితో కందుకూరు నియోజకవర్గంలో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఆసక్తిగల వారు ఎవరైనా, పార్టీలతో సంబంధం లేకుండా శిక్షణ పొందవచ్చన్నారు. శిక్షణ తీసుకోవాలనుకునే వారు, ఆయా వార్డులు, గ్రామాలలోని టిడిపి నాయకుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 74168 49222 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని నాగేశ్వరరావు సూచించారు.

అభయాంజనేయ స్వామి ఆలయంలో చోరీ

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండల పరిధిలోని డీసీపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి గుడిలో చోరీ జరిగింది. దుండగులు గుడి తాళాలు పగలగొట్టి గుడిలోని హుండీని, సీసీ కెమెరాలను ఎత్తుకెళ్లారు.అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు గర్భగుడి లోని ప్రవేశించి నగదుతో ఉన్న హుండీని అపహరించారు. ఉదయాన్నే గుడితలుపులు తెరిచిన ఆలయ పూజారి హుండీ లేకపోవడంతో గ్రామస్తులకు సమాచారం తెలుపగా గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపటినుండి నెల్లూరులో తాళ్లపాక అన్నమాచార్య జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:: తాళ్లపాక అన్నమాచార్యవారి 614 జయంతి వేడుకలు రేపటినుండి నెల్లూరులోని అన్నమయ్య విగ్రహం వద్ద నిర్వహించ జరుగుతుందని శ్రీమన్ తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవ కమిటీ ముఖ్య సమన్వయకర్త తుంగ శివప్రభాత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం "లాయర్" వార పత్రిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు మినీ బైపాస్ లోని అన్నమయ్య సర్కిల్‌లో అన్నమయ్య విగ్రహం వద్ద శనివారం సాయంత్రం అన్నమయ్య విగ్రహానికి పూజా కార్యక్రమం నిర్వహించి అక్కడ నుండి అన్నమాచార్య కీర్తనలతో నగర సంకీర్తన చేసుకుంటూ విపిఆర్ కళ్యాణమండపంకు చేరుకోవడం జరుగుతుంది విపిఆర్ కళ్యాణ మండపంలో అన్నమయ్య సంకీర్తన వలి అర్థం ఆలాపన అభినయం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం శ్వేత మాజీ సంచాలకులు భూమన్ భావ వ్యక్తీకరణ చేస్తారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు కే సరస్వతీ ప్రసాద్ గాన ఆలాపన చేస్తారు. నెల్లూరు గురుకృప కళాక్షేత్రం వారిచే నాట్యారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు నగరంలోని ఆధ్యాత్మిక సంగీత సాహిత్య సాంస్కృతిక ఆరాధకులు విచ్చేసి సభను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమంలో పాల్గొనే వారంతా కూడా కచ్చితంగా సంప్రదాయ దుస్తులు ధరించి రావాలని నిర్వాహకులు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు ఎన్ బలరామయ్య నాయుడు, దండమూడి హేమంత్ కుమార్ లు పాల్గొన్నారు

ఎమ్మెల్యే మాట్లాడిన 6 వేల దొంగ ఓట్ల పై విచారణ చేపట్టాలి

- జనసేన నేతలు డిమాండ్

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ 6000 దొంగ ఓట్లు ఉన్నట్లు తెలుగుదేశం నాయకులు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, అందులో మన ఓట్లు ఉంటే తొలగించకుండా చూడాలని నాయకులకు, గృహ సారధులకు తెలియజేయడం జరిగిందని, దీనిపై విచారణ చేపట్టాలని జనసేన కావలి నియోజకవర్గ ఇంచార్జి అలహరి సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కావలి ఆర్డీవో వి.కే.శీనానాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ దొంగ ఓట్ల విషయమై ఆర్డీవో దృష్టికి తీసుకొని వెళ్ళమని, ఆయన అది ఏమీ లేదని కొట్టిపారేశారని, ఆయనను పూర్తి ఆడియో వినమని చెప్పడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఎంతో క్లియర్ గా మన వాళ్ల ఓట్లను ఉంచి, బైట వారి ఓట్లు తొలగించాలని చెప్పడం, అలానే మన వాలంటీర్, మన నాయకులు బిఎల్వో లతో కలిసి కొన్ని ఓట్లు తొలగించలనడం నిజం కాదా? అని ప్రశ్నించారు. పార్టీ లీగల్ సెల్ ద్వారా ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసు కు వెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి, రిషికేశ్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ విధంగా దొంగ ఓట్ల తో మూడోసారి గెలవాలని చూస్తు న్న ఎమ్మెల్యే కుతంత్రాలు ఇక చెల్లవని అన్నారు. అలా శ్రీనాథ్, గుంటుపల్లి కృష్ణయ్య, తొకల వెంకటేశ్వర్లు, ప్రవీణ్, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలన

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: మండల కేంద్రమైన అల్లూరు అర్బన్ ఏరియాలో ఓటర్స్ జాబితా తయారీ ప్రక్రియ లో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్ ఇంటింటికి వెళ్లి ఓటర్ల వెరిఫికేషన్‌ను కావాలి ఆర్డిఓ సీనా నైట్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన వారిని శాశ్వతంగా గ్రామం వదిలి వెళ్ళిపోయినవారిని, పెళ్ళి అయ్యి వదిలి వెళ్లిన మహిళలకు సంబందించిన ఓట్లు విచారించి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కొత్తగా 18 సంవత్సరాలు అక్టోబర్, 1 2023 నాటికి నిండిన వారికి ఫారం 6 ద్వారా ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ కమీషనర్ ఫణికుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ బిఎల్వోలు నాగేశ్వర రావు మణికంఠ దివ్య కళ్యాణి గిరీష్ తదితరులు పాల్గొన్నారు

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తుంది: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: రాష్ట్ర వ్యాప్తంగా అర్హత గల 9.48 లక్షల స్వయంసహాయకసంఘాలలోని 1,05,13,365 మంది అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు కట్టవలసిన రూ.1,353 కోట్ల వడ్డీని వారి తరపున పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో బటన్ నొక్కి నేరుగా జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని శుక్రవారం డా బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ముఖ్యమంత్రి గన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కనప్రాంగణంలోఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనంఅరుణమ్మ, జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, డిఆర్డిఏ, మెప్మా పిడీలు సాంబశివా రెడ్డి, రవీంద్ర,స్వయంసహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం కింద జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 31,674స్వయంసహాయక గ్రూపులకు సంబంధించి 3 లక్షల 52 వేలమందిసభ్యులకు40.26కోట్ల రూపాయలమెగా చెక్కును, అలాగే పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 10,295 స్వయం సహాయక గ్రూపులకు సంబంధించి1,05,305 మందిసభ్యులకు 16.62 కోట్లరూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవరత్నాల కార్యక్రమం కింద స్వయం సహాయక సంఘాలు తీసుకుంటున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వంవైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకంకింద వడ్డీ రాయితీని కల్పించడం జరుగుచున్నదన్నారు. ఇప్పటికే మూడు సంవత్సరాలు వరుసగా అర్హత గల స్వయం సహాయక సంఘాలకు వైఎస్ఆర్ సున్నా వడ్డీ ని నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు చెల్లించడం జరిగిందన్నారు. నాలుగవ సంవత్సరంకూడా వై.ఎస్.ఆర్ సున్నా వడ్డీ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, ముఖ్యమంత్రి ఈ పథకం కింద నిధులు విడుదల చేసే కార్యక్రమాన్ని పారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన మొత్తం 41,969 స్వయం సహాయ సంఘాలకు 56.88 కోట్ల రూపాయలను వై.ఎస్.ఆర్ సున్నా వడ్డీ పథకం ద్వారా నిధులను విడుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వడ్డీ భారం లేకుండా మహిళలకు ఆర్థిక సహాయం చేయాలన్న లక్ష్యంతో ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అంద చేస్తున్నదన్నారు. ఈ పథకం ద్వారా రుణాలు తీసుకుంటున్న సభ్యులు తీసుకున్న రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగు పర్చుకున్నప్పుడే రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యం నెరవేరినట్లౌతుందని కలెక్టర్ తెలిపారు.

మెరుగైన విద్యను అందించడమే జగనన్న లక్ష్యం

ప్రభుత్వ సలహా దారులు నాగార్జున రెడ్డి

విశాలాంధ్ర-కలువాయి : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ఏపీలో తప్ప దేశంలో మరెక్కడ లేవని పంచాయతీ రాజ్,రూరల్ డెవలప్మెంట్ రాష్ట్ర సలహాదారులు నాగార్జున్ రెడ్డి తెలిపారు. మండలంలో ఆయన శుక్రవారం రోజు కలువాయి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు.ముందుగా పెన్నా బద్వేలు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి అక్కడ కూలీలతో మాట్లాడి,రోజు వారీ కూలి ఎంత చెలిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల సంతృప్తిగా ఉన్నారా అని కూలీల ను అడిగి తెలుసుకున్నారు. బ్రాహ్మణపల్లి లో నా భూమి నా దేశం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.కలువాయి జడ్పీ హై స్కూల్ లో విద్యార్థులకు వడ్డించే భోజనం రుచి చూసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వ్యవస్థని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మార్పులు చేశారన్నారు.కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన జరుగుతుందన్నారు. విద్యా, వైద్యంకి ముఖ్యమంత్రి కోట్లాది రూపాయల ఖర్చు చేసి అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు అనంతరం ఎంపిడివో కార్యాలయంలో అధికారులతో,సచివాలయం సిబ్బందితో, వాలంటీరలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన వెంట జడ్పీ సీఈఓ చిరంజీవి, డిపిఓ సుస్మిత రెడ్డి,డ్వామా పిడి వెంకట్రావు, తహశీల్దార్ జి .స్వర్ణ, ఎంపిడిఓ నారాయణ, ఎం ఈ ఓ లు బాలకృష్ణ రెడ్డి, శేషగిరిరావు , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పురుషోత్తం పిఆర్ ఏఈ శివారెడ్డి, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర- ఉదయగిరి: విద్యార్థులకు సైన్స్‌పై మక్కువ పెంచుటకు సైన్సు ఎగ్జిబిషన్‌ను నిర్వహించినట్లు హెచ్‌ఎం బాల కేశవులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ లో ఇన్ స్పైర్ మనాక్ లో భాగంగా ఈ సైన్సు ఎగ్జిబిషన్ ను విద్యార్థులతో నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థుకు సైన్సు ఎడల ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ను వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్ ఓ నారాయణ షరీఫ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తమ భూములు అక్రమంగా ఆక్రమించుకున్నారు

తహసీల్దార్‌కు గ్రామస్తుల ఫిర్యాదు

విశాలాంధ్ర-మర్రిపాడు: మండలంలోని పొంగూరు గ్రామనికి చెందిన దళితులు తమ భూములు వేరే వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని బాధితుల అవేదన చెందుతు శుక్రవారం తహశీల్దార్ ఆనందరావుకు ఫిర్యాదు చేసి భూముల వివరాలుతో వినతిపత్రం సమర్పించారు. స్పందించిన తహశీల్దార్ ఆ భూములను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులు గత 15 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నామని మా భూములు మాకు చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అసంఘటిత రంగకార్మికులకు అండగా ఉంటాం

:మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : అసంఘటిత రంగ కార్మికులకు టిడిపి అండగా ఉంటుందని, మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. స్థానిక 43వ డివిజన్ లో ఆయన పర్యటించి, కార్మికుల, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో మొక్కజొన్నలు అమ్ముకుంటున్న కార్మికురాలు వద్దకు వెళ్లి కంకి తింటూ టీ దుకాణం వద్ద టీ తాగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎల్లవేళలా టిడిపి ముందు ఉంటుందని అన్నారు. ప్రజా సంక్షేమమే టిడిపి దేయమ న్నారు. మహిళల కోసం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు అద్భుతమై నవని అన్నారు. అలాగే కార్మికుల కోసం రానున్న రోజుల్లో పథకాలు తమ నేత చంద్రబాబు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసుల ఎరెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు ఉన్నారు.

హత్య కేసులో ముగ్గురు అరెస్ట్ :డిఎస్పీ

విశాలాంధ్ర - కావలి : బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామంలో ముగ్గురిని హత్య చేసిన కేసులో ముగ్గురు ముద్దాయిలను కావలి పట్టణంలోని బుడంగుంట క్రాస్ రోడ్ వద్ద కావలి రూరల్ సీఐ రాజేష్, వారి సిబ్బంది అరెస్ట్ చేశారు. శుక్రవారం కావలి డిఎస్పీ కార్యాలయంలో కావలి డిఎస్పీ వెంకట రమణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ బిట్రగుంట గ్రామంలో ముగ్గురిని హత్య చేసిన కేసులో మందాటి మాల్యాద్రి, మందాటి మౌళి చంద్ర, మందాటి ధనమ్మ లను అరెస్టు చేసినట్లు తెలియజేశారు. మృతులు మందాటి మౌనిక, కృష్ణయ్య, అంబటి శాంతమ్మలుగా తెలిపారు. హత్యకు ఉపయోగించిన రెండు ఇనుప రాడ్లు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. మౌనికకు సుమారు 9 సంవత్సరాల క్రితం బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామానికి చెందిన మందాటి మాల్యాద్రి పెద్ద కుమారుడు మందాటి మధుసూదన్ తో వివాహం చేయగా, వారికి ఒక మగ బిడ్డ మన్విత్ చంద్ర సంతానం కలిగినట్లు, అయితే పెళ్లయిన ఒక సంవత్సరం నుండి మౌనిక భర్త మధుసూదన్ మద్యం తాగి వచ్చి ఆమెను మానసికంగా, శారీరకంగా హింసిస్తుండగా ఆమె పుట్టింటికి వెళ్ళిపోగా, ఆమె భర్త ఆమెను బతిమిలాడుకొని పెద్దమనుషుల సమక్షంలో కాపురానికి తీసుకొచ్చుకొని ఉండగా, ఈ క్రమంలో మౌనిక ఒంటరిగా ఉన్న సమయంలో ఆమె మామ ఒకరోజు ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి అంతట మౌనిక మరల పుట్టింటికి వెళ్ళిపోయినదన్నారు. తర్వాత మరల కొద్ది రోజుల తర్వాత బిట్రగుంటలో అద్దె ఇంట్లో కాపురం ఉండినట్లు, అయినప్పటికీ తన అత్తమామల, మరిది ప్రవర్తన సరిగా లేనందున సదరు మౌనిక అమ్మ ఇంటికి వెళ్ళిపోయిందన్నారు. నాలుగు సంవత్సరాలుగా అక్కడే ఉంటుండగా ఫిబ్రవరి నెలలో మౌనిక భర్త, మరిది బుచ్చికి వెళ్లి ఆమె కొడుకు చంద్రను తీసుకెళ్లే ప్రయత్నం చేయగా మౌనిక తల్లిదండ్రులు అడ్డుకొని వారిపై బుచ్చి పోలీస్ స్టేషన్లో కిడ్నాప్ కేసు పెట్టినట్లు తెలియజేశారు. ఈ క్రమంలో మౌనిక భర్త తన ఉభకాయము తగ్గించుకొనుటకు విజయవాడలో చికిత్స పొందుతూ గత నెల 28వ తేదీ చనిపోగా, ఆ విషయం మౌనికకు తెలపగా ఆమె తన బిడ్డను, అమ్మమ్మ, నాన్నలను బంధువులను తీసుకొని అంత్యక్రియలకు వచ్చి ఉన్నదని తెలిపారు. ఆగస్టు 9వ తేదీ అతని పెద్దకర్మ నిర్ణయించి ఉన్నందున బిట్రగుంటలోనే తన మామ ఇంటిలో ఉండినట్లు, ఆమెకు తోడుగా ఆమె తండ్రి కృష్ణయ్య ఉన్నారన్నారు. రైల్వే ఉద్యోగం గురించి, ఉద్యోగం తాలూకా బెనిఫిట్స్ గురించి విచారించుకుంటుండగా ఆ విషయం ముద్దాయిలకు తెలిసి ఎప్పటికైనా వారికి ఆస్తిలో వాటా, రైల్వే ఉద్యోగం ఇవ్వాల్సి వస్తుందని భావించి వారిని ఎలాగైనా చంపి అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకొని కుట్రపూరితంగా వారికి నమ్మబలికి ముందుగా అనుకున్న ప్రకారం ఆగస్టు 5వ తేదీన రాత్రి మౌనిక, ఆమె తండ్రి కృష్ణయ్య, అమ్మమ్మ శాంతమ్మలు నిద్రపోతుండగా అర్ధరాత్రి సమయంలో ముద్దాయిలు ముగ్గురు కలిసి మారణాయుధాలతో మృతులను కొట్టి చంపి పారిపోయినట్లు తెలియజేశారు. ఈ కేసులో చేధనలో ప్రతిభ చూపిన కావలి రూరల్ సీఐ రాజేష్, బిట్రగుంట ఎస్సై, వారి సిబ్బందిని ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి అభినందించారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి: యూనివర్సిటీ రిజిస్టర్ కు ఏబీవీపీ వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిగ్రీ కళాశాలల విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని, విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్టర్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి రాహుల్ మాట్లాడారు. డిగ్రీ కళాశాలల విద్యార్థుల సమస్యలను యూనివర్సిటీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నెల్లూరు నగరంలో అనేక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సర తరగతులను కౌన్సిలింగ్ పూర్తి కాకుండానే, తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు సీట్లు కన్ఫామ్ అవ్వకుండానే తరగతులు ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులను నిర్వహిస్తున్న కళాశాలలో అడ్డుకుంటామని హెచ్చరించారు. అటువంటి వాటిని ప్రభుత్వం గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శిలు సుమన్, రాబర్ట్, సమీర్, నరసింహ మరియు జోనల్ ఇంచార్జ్ తరుణ్ పాల్గొన్నారు

ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి మండల పరిధిలోన సర్వరబాద్ ప్రాథమిక పాఠశాలలో స్థానిక మండల విద్యాధికారి(2) తోట శ్రీనివాసులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు, ఆంగ్లము, గణితములందు 3,4,5 తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నైపుణ్యాలను బోర్డుపై పరిశీలిస్తూ గణితం నందు చతుర్విధ ప్రక్రియలో విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందే విధంగా బోధన చేయాలని ప్రతి ఉపాధ్యాయుడు బోధనా ప్రణాళికను తయారు చేసుకుని బోధనోపకరణాల సహాయంతో బోధన చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తూ తమ సొంత పిల్లలకు ఎలా భోజనం తయారు చేస్తామో అదేవిధంగా పాఠశాలలోనే పిల్లలను కూడా భోజనము మెనూ ప్రకారము తయారు చేయాలని సూచించారు. హ్యాండ్ వాష్ పాయింట్స్ ను వారానికి ఒక్కసారైనా శుభ్రం చేయాలని, పాఠశాల పరిసరాలలో ఉండే పిచ్చి మొక్కలను తీసివేయాలని ఆయాకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వై వి సుబ్బారెడ్డిని కలిసిన:ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : విజయవాడలో ఉత్తరాంధ్ర రీజియన్ కోఆర్డినేటర్ టీటీడీ మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు.పలు రాజకీయ అంశాల గురించి చర్చించారు.ఈ సందర్భంగా వైవిసుబ్బారెడ్డికిచంద్రశేఖర్ రెడ్డి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారుటిటిడి ఛైర్మెన్‌గా వైవిసుబ్బారెడ్డి అందించిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కొనియాడారు. అలానే ఉత్తరాంధ్రలో వైసీపీ పటిష్టతకు వైవీ సుబ్బారెడ్డి చేస్తున్న కృషి అద్భుతమని అన్నారు.

రాపూరు టౌన్ సచివాలయంలో డిజటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసి స్టెంట్ ల ఇన్చార్జీలు నియమకం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు టౌన్ సచివాలయం బిట్ -1 లో డిజిటల్ అసిస్టెంట్ 6 నెలలు సెలవు లో ఉండటం మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ డెప్యూటేషన్ మీద ట్రాన్స్‌ఫర్ అయి ఉండడం తో ఇంచార్జిలను నియమించ దం జరిగింది రాపూరు టౌన్ సచివాలయం 1 డిజిటల్ అసి స్టెంట్ ఇంచార్జీగా సచివాలయం 2 సైదాదు పల్లి డిజిటల్ అసి స్టెంట్ నియామకం, వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంచార్జీ గా సచివా లయం 3 మద్దుల మడుగు వె ల్ఫేర్ అసిస్టెంట్ ను ఇన్చార్జి గా నియ మించడం జరిగిందని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కూడా ఇంచార్జీని నియమించడం జరుగుతుందని రాపూరు మండలా భివృద్ధి అధికారి అప్పాజీ తెలియజెసారు.

మనుబోలులో సోలార్ లైట్లు ఏర్పాటు

విశాలాంధ్ర -మనుబోలు: రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర నెట్ క్యాబ్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్ సూచనలతో మనుబోలు గ్రామంలో 10 ప్రాంతాలలో సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు నెట్ క్యాప్ డివిజనల్ అధికారి రామలింగయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మనుబోలులో నెట్ క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్‌ను కలసి సంప్రదించారు. మనుబోలు గ్రామంలోని దేవాలయాలు, మసీదులు, స్మశాన వాటికల సమీపంలో ఈ సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు భాస్కర్ గౌడ్ తెలిపారు. సోలార్ లైట్లు ఏర్పాటుకు సహకరించిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సోషల్ మీడియా మండల కన్వీనర్, మైనార్టీ నాయకులు ఎస్.కే రఫీ నెట్‌క్యాప్ సిబ్బంది పాల్గొన్నారు.

బిఎల్ఓలతో సమావేశం

విశాలాంధ్ర-జలదంకి: ఓటర్ లిస్టుల సర్వే పై శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి బి ఎల్ ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ సర్వే నిష్పక్షపాతంగా, రాజకీయాలకు అతీతంగా, ప్రభుత్వం నిర్దేశించిన సమయానికే పూర్తి చేయాల్సిందిగా బిఎల్ఓలను ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి పూర్తి సమాచారం తెలుసుకుని, ఎవరైనా మరణించిన వారు ఉంటే గుర్తించి, ఆ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రంతో ఓటర్ లిస్టుల నుంచి పేర్లను తొలగించాలని సూచించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - కావలి : మున్సిపాలిటి పరిధిలోని మద్దూరుపాడు వద్ద రెండు బొలెరో వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. గుడ్లూరు మండలం దారకానిపాడు నుంచి నెల్లూరుకు తరలిస్తుండగా మద్దూరుపాడు వద్ద తనిఖీలు నిర్వహించిన పౌర సరఫరాల శాఖ డిటి వెంకటరామిరెడ్డి 120 బస్తాల రేషన్ బియ్యం పట్టుకున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ లో అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్తితుల్లో వదిలేది లేదని, కేసులు నమోదు చేయడం జరుగుతుందని వెంకటరామిరెడ్డి తెలిపారు.

ప్రకటన

మర్రి శివప్రసాద్‌రెడ్డి, S/o వేంకటేశ్వర్లు, కొత్తపేట, రాపూరు, రాపూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరుజిల్లా,ఆంధ్రప్రదేశ్. నేను ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ రోల్ నెంబర్ 0497973, బదలీ సర్టిఫికెట్‌లు రాపూరులో నేను జెరాక్స్ తీసుకుని ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్యలో చూసుకోగా ఒరిజినల్ సర్టిఫికెట్లు కనపడలేదు. అక్కడ అంతా వెతికి చూసినా కనపడలేదు. సదరు సర్టిఫికెట్‌లు ఎవరికైనా కనపడిన యెడల నా ఫోన్ నెంబర్-7075776411కు తెలియ జేసినయెడల తగిన పారితోషికం ఇవ్వడం జరుగుతుంది.

స్వర్ణాల చెరువు అభివృద్ధికి ఏపి యుఐఏఎమ్ఎల్-అధికారుల పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు "రివర్ ఫ్రంట్డెవెలెప్మెంట్"కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోని స్వర్ణాల చెరువు అభివృద్ధికి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అస్సెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ చీఫ్ ఆర్కిటెక్ట్ కిరణ్ కుమార్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్ లు అధికారులకు సూచించారు. స్థానిక స్వర్ణాల చెరువు నెక్లెస్ రోడ్ తీర ప్రాంతంలో ఏపియుఐఏఎమ్ఎల్, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి వారు శుక్రవారం పర్యటించారు. స్వర్ణాల చెరువు తీరం వెంబడి నడక మార్గం, ప్రహరీ గోడల నిర్మాణం, వ్యర్థాల నుంచి తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన, గజేబో, మోరల్ ఆర్ట్స్ తదితర నిర్మాణాల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ సంజయ్, డి.ఈ చంద్రయ్య, ఏ.ఈ లు, సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం ప్రజా పోరుయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: ఈనెల 12వ తేదీ నుండి 19 తేది వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరు పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను ఈ పాదయాత్ర సందర్భంగా గుర్తించి వాటిని పరిష్కారం పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ పాదయాత్రలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల ప్రజలను చైతన్య పరుస్తామని తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు నానాటికి పెరిగిపోతూ పేదల బతుకు జీవనం కష్టంగా మారిందన్నారు. ధరలు తగ్గించేందుకు దృష్టి పెట్టి తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు షేక్ జానీ భాష, విస్సా స్వామి తదితరులు పాల్గొన్నారు.

నా భూమి-నా దేశం కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి:సర్పంచ్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా నా భూమి-నా దేశం అనే నినాదంతో ఆగస్టు 9వ తేదీ శుక్రవారం నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను మనందరం స్మరించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీన రాబోతున్న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 77 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నామన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల త్యాగఫలం వల్ల మనము స్వాతంత్రం అనుభవిస్తున్నామని, మహనీయులు చూపించిన బాటలో మనమందరం నడస్తూ దేశాన్ని ముందుకు తీసుకెళ్తూ ఎంతో అభివృద్ధి చెందిన దేశాల్లో మన దేశం అగ్రగామిగా నిలిచిందన్నారు. మహనీయులకు మనమందరం నివాళులు అర్పించాలని, బాధ్యత కలిగిన ప్రతి ఒక్క పౌరులు ఇందులో భాగస్వాములై పండగ ఉత్సవంలా నా భూమి-నా దేశం కింద చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రఫిక్ అహ్మద్,ఎంపీటీసీ చౌడబోయిన యానాది,సచివాలయ కన్వీనర్ ఇరుపని అంజయ్య,కార్యదర్శులు అనిల్, రవికుమార్, సచివాలయం సిబ్బంది వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెగచర్ల గ్రామంలో నా భూమి నా దేశం కార్యక్రమం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలం లోని తేగచర్ల గ్రామపంచాయ తీనందు నా భూమి నా దేశం,నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమం శుక్రవారం తేగచర్ల వైఎస్ఆర్ సిపి నాయకులు గోళ్ళ కొండయ్య సత్తు పెంచలయ్య, ఎంపిటిసి బుజ్జిరెడ్డి, సత్తు నరసింహులు, అధ్వర్యాన సచివాలయం వేట నరి అసిస్టెంట్ వెంకటేష్, అగ్రికల్చరల్ అసిస్టెంట్ శ్రావణి, పంచాయతీ కార్యదర్శి కుమార్ స్వామి, గోనుపల్లి కార్యదర్శి రత్తయ్య,పాఠశాల ఉపాధ్యాయులు మోహన్ రావు, గ్రామ స్తులు,విద్యార్థిని, విద్యా ర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామంలో ర్యాలీ నిర్వహించి తదనంతరం అందరూ ప్రతిజ్ఞ చెశారు.

రేపు తూర్పు చన్నంపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

ముఖ్యఅతిథిగా పాల్గొననున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-వరికుంటపాడు: మండల పరిధిలోని తూర్పు బోయమడుగుల సచివాలయ పరిధిలోని తూర్పు చన్నంపల్లి గ్రామపంచాయతీలో శనివారం మధ్యాహ్నం 2 గంటలక గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ గవదగట్ల వెంకట లక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరుకానున్నారని మండలంలోని సర్పం చులు ,ఎంపీటీసీలు, జడ్పిటిసి, కోఆప్షన్ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మేకపాటి అభిమానులు తప్పక హాజరు కావాలని ఎంపీపీ గవదగట్ల వెంకట లక్ష్మమ్మ కోరారు

బీసీల వ్యతిరేకి వైసీపీ :టీటీడి చైర్మన్ నియామకంతో తేటతెల్లం

రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: బీసీల వ్యతిరేకి వైసీపీ టీటీడి చైర్మన్ నియామకంతో తేటతెల్లం రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలికి మరో సారి రెడ్డి సామాజికవర్గానికి కేటాయించి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బీసీ వ్యతిరేకిగా నిరూపించుకున్నారని మొన్నటి వరకు పెద్ద బాబాయ్ సుబ్బారెడ్డి, ఇప్పుడు చిన్న బాబాయ్ కరుణాకర్ రెడ్డికి స్థానం కల్పించి తన 5 సంవత్సరాల పాలనలో తన బంధు వర్గానితో టీటీడీ చైర్మన్ పదవిని భర్తీ చేశారని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర కొండాపురంలో స్పష్టం చేశారు ఈ సందర్భంగా గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీకి చెందిన కాగిత వెంకట్రావు (గౌడ), సుధాకర్ యాదవ్(యాదవ్), కృష్ణమూర్తి (బలిజ) లను టీటీడీ చైర్మన్ గా నియమించి బీసీల గౌరవాన్ని పెంచిందన్నారు.అదే వైసీపీ ప్రభుత్వం రెండు సార్లు ముఖ్యమంత్రి చిన్నాన్న సుబ్బారెడ్డికి, మూడో సారి చిన్నాన్న వరుస అయ్యే కరుణాకర్ రెడ్డికి కట్టబెట్టి బీసీ వ్యతిరేకతను చాటుకున్నా రన్నారు.టీటీడీని ప్రతిష్ట పరిచేందుకు ఈ నియామకాలు చేస్తున్నారా.లేదా దోపిడి చేసేందుకేనా. అని ప్రశ్నించారు.బీసీలకు నిధులు - విధులు లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రాధాన్యత గల పోస్టులను తమ సామాజిక వర్గానికి కట్టబెట్టడం బీసీల వర్గాలను అనకతొక్కడం కాదా అన్నారు.వాస్తవాలు గమనించిన బీసీలు రానున్న ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేయనున్నారని పేర్కొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:సిఐ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు::మత్తు పదార్థాలకు విద్యార్థులుఎంతో దూరంగా ఉండాలని కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం సాయంత్రం ఆదాని వరల్డ్ స్కూల్ ఆవరణలో మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు దూరంగా ఉండి మంచి విద్యార్థులుగా మెలగాలని ఆయన సూచించారు. విద్యార్థులుక్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఆదాని వరల్డ్ స్కూల్ ఆదాని విద్యామందిర్ పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల అవగాహనపై గతమూడు రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కర్, కృష్ణపట్నం ఎస్సై అంజిరెడ్డి ముత్తుకూరు ఎస్సై శివ కృష్ణారెడ్డి,అదాని వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ సిరియాలసత్యనారాయణ, అదానివిద్యామందిర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, సెక్యూరిటీ డిజిఎం మనోహర్ బాబు,షేక్ షఫీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర-కందుకూరురూరల్: సోమవారం శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కాలేజీలో కాంపస్ డ్రైవ్ జరుగుచున్నదని కాలేజీ కి వస్తున్న గ్లోబల్ కంపెనీ లు కాలేజీ కి వస్తున్నాయని ఉదయం 9 గంటల నుండి కాలేజీ లో క్యాంపస్ సెలక్షన్ జరుతాయని ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 13వతేది లోగా కాలేజీ నందు రిజిస్ట్రేషన్లు చేసుకొవాలి మరియు వారి డిగ్రీ మార్క్స్ లిస్టులు జిరాక్స్ కాపీలను తెసుకొని రావాలని ఈ అవకాసాన్ని సద్వినియోగం చేసుకోవలిచిందిగా కాలేజీ కరెస్పాండంట్ రామకృష్ణ రావు ,కాలేజీ డైరెక్టర్ భరద్వాజ్ కాలేజీ ప్రిన్సిపాల్ గీత శ్రీనివాస రావు మరియు కాలేజీ ప్లేస్ మెంట్ ఆఫీసర్ అక్ష రాజ్ తెలియజేశారు.

ప్రొటీన్లు కలిగిన సముద్ర ఉత్పత్తుల ఆహారాన్నితీసుకోవాలి : మంత్రి కాకాని

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:ప్రతి ఒక్కరూ కూడా మెరుగైన ఆరోగ్యం కోసం ఎన్నో పోషక విలువలు కలిగి ఉన్న సీ ఫుడ్ ను విరివిగా తీసుకుని, ఆక్వా రంగాన్ని ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో 3వ సీ ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన మంత్రి, స్టాళ్లను సందర్శించారు. మంత్రితోపాటు జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఆఫ్కాఫ్ చైర్మన్ అనిల్ బాబు, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ స్టాళ్లను సందర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రదర్శనశాలల్లో వివిధ రకాల చేపలు, రొయ్యలు, పీతల ప్రదర్శన, ఆహారపదార్థాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్యంగా జీవించేందుకు ప్రొటీన్లు కలిగిన సముద్ర ఉత్పత్తుల ఆహారాన్ని విరివిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఫిష్ ఆంధ్ర పేరుతో అవుట్లెట్లను ఏర్పాటుచేసి మత్స్య సంపద విక్రయాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఈ సీ ఫుడ్ ఫెస్టివల్ వలన అనేక రకాల మత్స్య సంపద ఆహార పదార్థాల వినియోగంపై ప్రజలకు స్పష్టమైన అవగాహన, ఎలా వినియోగించుకోవాలి, ఎక్కడ దొరుకుతాయి అన్న విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందన్నారు. దేశంలోనే రొయ్యల ఉత్పత్తిలో మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని చెప్పారు.

మత్స్య ఉత్పత్తుల వినియోగం పెరగాలి : ఎమ్మెల్సీ బల్లి

రాష్ట్రంలో 900 కిలోమీటర్లకు పైగా సువిశాల తీర ప్రాంతం ఉండి, మత్స్య ఉత్పత్తులు అధికంగా అందుబాటులో ఉన్నప్పటికీ వినియోగం చాలా తక్కువగా ఉందని, ఉత్పత్తితోపాటు వినియోగం కూడా పెరగాలని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆక్వా రంగానికి, మత్స్య ఉత్పత్తుల ప్రోత్సాహకానికి ఎంతో కృషి చేస్తున్నారని, ఫిష్ ఆంధ్ర రిటైల్ అవుట్లెట్లను రాష్ట్ర నలుమూలల ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ అవుట్లెట్ల ద్వారా వివిధ రకాల మత్స్య ఉత్పత్తులను వినియోగదారులకు చేరువ చేయడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా మత్స్య ఉత్పత్తులను విరివిగా వినియోగించి, ప్రోత్సహించాలని కోరారు.

రాష్ట్రంలోతొమ్మిది ఫిషింగ్ హార్బర్ల ఏర్పాటు

:ఆఫ్కాఫ్ చైర్మన్అనిల్ బాబు

ఆక్వా రైతుల బాధలను కూలంకషంగా చర్చించి వారికి అన్ని విధాలుగా ముఖ్యమంత్రి అండగా నిలిచారని ఆఫ్కాఫ్ చైర్మన్ అనిల్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజలు ఏడాదికి నగటున 6 నుంచి 7 కేజీల వరకు మత్స్య ఉత్పత్తులను ఆహారంగా తీసుకుంటున్నారని, ఇది 20 నుంచి 22 కేజీలకు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మన ఉత్పత్తిని మనమే ఉపయోగించుకోవాలని ఉద్దేశంతో ఫిష్ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికి మత్స్య ఉత్పత్తులను మరింత చేరువ చేయడమే ప్రధాన లక్ష్యంగా సీ ఫుడ్ ఫెస్టివల్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, మెరైన్ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, డిఎల్‌డిఏ చైర్మన్ విజయ్ కుమార్, భూమి ఆర్గానిక్స్ ఎండి రఘురాం, ఎన్ ఎఫ్ డి బి సీనియర్ ఎగ్జిక్యూటివ్ భార్గవి, సభ్యులు పోలయ్య, నాబార్డ్ డీడీఎం రవి సింగ్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

టిపి గూడూరు పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు::టిపి గూడూరు పోలీసు స్టేషన్‌ను ఎస్పీ డా.కె. తిరుమలేశ్వర రెడ్డి తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి, పరిశు భ్రంగా ఉంచుకోవాలని, పచ్చదనంతో కూడిన మొక్కలను పెంచాలని సూచించారు. అనంతరం కంపారేటివ్ క్రైం చార్ట్, స్టేషన్ మ్యాప్ తో పాటు రిసెప్షనిస్ట్ రూమ్, రికార్డును పరిశీలించి నమోదు చేసిన ఫిర్యాదుదారుల వివరాలు, సమస్యలను పరిశీలించి జనరల్ డైరీ, పెండింగ్ కేసుల ఫైల్స్, స్టేషన్ అధికారులు సిబ్బంది పని తీరును క్షుణ్ణంగా ఆరా తీశారు. అనుమానాస్పద మరణాలు, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలు, మిస్సింగ్ కేసులలో సత్వరమే స్పందించాలని మాల్కానా ద్వారా సీజ్ చేసిన వాహనాలతో పాటు, స్టేషన్ ప్రాపర్టీని పరిశీలించి,తగిన సూచనలు చేశారు. దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై దృష్టి సారించాలి.బీచ్ ప్రాంతంలో విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ఆకతాయిలు, అల్లరి మూకలపై నిఘా పెట్టాలని, యాత్రికులు సముద్రంలో మునిగిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నమోదైన కేసులలో దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించినాయన్.పినేరాల నియంత్రణకు రౌడీ షీటర్స్,పాత నేరస్తులపై నిఘా ఉంచి, వారికి తప్పక కౌన్సెలింగ్ ఇవ్వాలి. జిల్లా వాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ పై డ్రైవ్ ల నిర్వహణతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలి. పోలీసు స్టేషన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా? వారి యొక్క గ్రీవెన్స్ ను అడిగి, విధుల పట్ల అలసత్వం వహించవద్దని, నిబద్ధత కలిగి విధులు నిర్వర్తించాలని తెలిపారు.

అనాధ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నగరంలోని కొండాయపాలెం గేటు సమీపంలోని అనాధ బాలుర వసతి గృహాన్నిజిల్లాకలెక్టర్ ఎం హరి నారాయణ సందర్శించారు.శుక్రవారం సాయంత్రం వసతి గృహంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సాలెం రాజు ఆధ్వర్యంలో వారి కార్యాలయ సిబ్బంది సహకారంతో సమకూర్చిన 15 మంచాలు, దుప్పట్లు, దిండ్లు, వాషింగ్ మిషన్ ను కలెక్టర్ చేతుల మీదుగా అందించారు.గదుల్లో లైటింగ్ సౌకర్యాన్ని కూడా కల్పించనున్నట్లు సాలెంరాజు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు కేక్ అందించి వారితో ముచ్చటించారు. వారికి అందిస్తున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంచి కార్యక్రమాన్ని చేపట్టిన చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సాలెం రాజును,వారి సిబ్బందినికలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ శాఖల్లోని అధికారులకు, సిబ్బందికి స్ఫూర్తి కలిగించేలా కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, సిపిఓ సాలెం రాజు, సిపిఓ కార్యాలయ అధికారులు ఎస్వి శ్యాంకుమార్, టి లక్ష్మీనరసింహం, ఏ శ్రీనివాసులు, ఎస్ శ్రీనివాసులు, మహాలక్ష్మి, శోభారాణి, సామ్రాజ్యం, ముజార అహ్మద్, ఏఎస్ఓలు, వార్డెన్ శివరాం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని వివిధ రైల్వే స్టేషన్ల సమస్యలపై

కేంద్ర రైల్వే శాఖ మంత్రినికలిసిన బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ని న్యూఢిల్లీలో కలిసి కావలి, బిట్రగుంట జిల్లాలోని ఇతర రైల్వే స్టేషన్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలని రైల్వే మంత్రి గారి దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించవలసినదిగా కోరారు. పరిష్కారం కొరకు నివేదించబడిన సమస్యలలో ముఖ్యమైన బిట్రగుంట రైల్వే సెంటర్ అభివృద్ధికి వున్న అవకాశాలు భారత రైల్వేస్ లో బిట్రగుంట స్టేషన్ కి చాలా చరిత్ర ఉన్నదని, గతంలో బిట్రగుంటను "లిటిల్ ఇంగ్లాండ్"గాపిలిచేవారని అక్కడ1800 ఎకరాల రైల్వే భూమి ఉన్నదని, ఆఫీస్ బిల్డింగులు, రైల్వే క్వార్టర్సు, మెయింటినెన్స్ డిపార్ట్మెంట్, నిరంతరనీటి సరఫరా,మెడికల్ రిలీఫ్ వ్యాన్,అధికారుల రెస్ట్‌హౌస్ డ్రైవర్లు గార్డులను రన్నింగ్ రూమ్స్,రైల్వే హెల్త్ యూనిట్ మొదలగు సౌకర్యాలు ఉన్నాయని,కనుక ప్రభుత్వం క్రింది పేర్కొన్న యూనిట్లను స్థాపించిన ఎడల బిట్రగుంట రైల్వేసెంటర్ అభివృద్ధికిసహాయపడటమే గాక, స్థానికంగా ఉపాధిని పెంచుతూ, స్థానిక అభివృద్ధికి దోహదపడుతూ రైల్వేల ఆదాయం పెరుగుతుందని తెలిపారు.వందే భారత్ తయారీ యూనిట్ వర్క్‌షాప్ స్థాపన కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ %ూాం% వర్క్‌షాప్‌తో మెయిన్‌లైన్ ఎలక్ట్రికల్ మల్టిపుల్ యూనిట్ తయారీ యూనిట్ స్థాపన %ూాం ూాం% సౌకర్యాలతో హై స్పీడ్ పార్సిల్ వ్యాన్‌లు వ్యాగన్ తయారీ యూనిట్అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్లో కావలి రైల్వే స్టేషన్‌ను లక్షలాది మందికి లైఫ్ లైన్ అయిన భారతీయ రైల్వేలు అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ తో అభివృద్ధి చెందుతోందని, ఇది దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను పునరుద్ధరించడం, అత్యున్నత స్థాయి సౌకర్యాలను అందించడం వివిధ రాష్ట్రాల్లోని ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని, కావున, అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో కావలి రైల్వే స్టేషన్‌ను చేర్చవలసిందిగా రైల్వే మంత్రినికోరారు.గూడూరు - విజయవాడ సెక్షన్‌లోని రైల్వే కిమీ 225/14-16 వద్ద నం. 158 (కావలి యార్డ్) కిమీ 0/0-6 వద్ద కావలి - పెదపవని రోడ్డులోకి బదులుగా నిర్మాణం గూడూరు- విజయవాడ సెక్షన్‌లోని రైల్వే కి.మీ 225/14-16 వద్ద నెం.158 వద్ద ఉన్న గత 10 సంవత్సరాలుగా రోడ్డు ట్రాఫిక్ లేకుండా అసంపూర్తిగా వదిలి వేయబడిందని రైల్వే మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అసంపూర్తిగా వదలివేయబడిన %=ూదీ% నిరంతరం ప్రజా రవాణా/ట్రాఫిక్‌కు ప్రధాన అడ్డంకిగా మారిందని, అంతే కాకుండా, పైన పేర్కొన్న %ూజ% గేట్ కూడాశాశ్వతంగామూసివేయబడిందని,ఇది ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుందని తెలిపారు. అందుచేత, సేతు భారత్/గతి శక్తి/ అమృతభారత్ పథకం కింద ఈ పనిని ప్రాధాన్యతపై పూర్తి చేయడానికి మరియు ట్రాఫిక్ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన నిధులను కేటాయించాలని గౌరవ రైల్వే మంత్రిని కోరారు.కావలి,బిట్రగుంటగూడూరులో రైళ్లను ఆపడం, పునరుద్ధరించడం కావలి, బిట్రగుంట గూడూరు రైల్వే స్టేషన్లలో 16 రైళ్లను నిలిపివేసేందుకు/పునరుద్ధరణకు కోరారు.కావలి రైల్వే స్టేషన్‌లో ఎస్కలేటర్ సౌకర్యం కావలి రైల్వే స్టేషన్‌లోని వివిధ ప్లాట్‌ఫారమ్‌లకు చేరుకోవడానికి, రైల్వే లైన్‌లను దాటడానికి / ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఉపయోగించుకోవడానికి గర్భిణీ స్త్రీలు, వృద్ధులు వికలాంగులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, ప్లాట్‌ఫారమ్‌లకు సులభంగా చేరుకోవడానికి కావలి రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్ లేదా ఎస్కలేటర్ అందించాలని కోరారు. రుద్రకోట కెకె గుంట వద్ద నిర్మాణంరైతులు తమ పొలాలకు చేరుకోవడానికి తమ వ్యవసాయ ఉత్పత్తులను తీసుకురావడానికి వీలుగా రుద్రకోట (కావలి,తెట్టు మధ్య) వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. అదేవిధంగా గుంట (తలమంచి, అల్లూరు రోడ్ రైళ్ల స్టేషన్ల మధ్య) వద్ద పారిశ్రామిక పార్కును ప్రభుత్వం అభివృద్ధి చేసింది, అక్కడ ప్రస్తుతం మనుషులతో కూడిన రైల్వే గేట్ పని చేస్తోందని, ఇండస్ట్రియల్ పార్క్ కారణంగా పెరిగిన ట్రాఫిక్ దృష్ట్యా గుంట వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జి అవసరం ఉందని, కనుక రుద్రకోట మరియు కెకె గుంటలో ల నిర్మాణం చేపట్టాలని కోరారు. బీద మస్తాన్ రావు తెలియజేసిన సమస్యలను సావధానంగా ఆలకించిన రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ స్పందిస్తూపై సమస్యలను అధికారులతో చర్చించి తగిన రీతిలో పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు బీద మస్తాన్ రావు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

తీర ప్రాంతాలపై పెరుగుతున్న సముద్ర మట్టం ప్రభావంపై రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:: పెరుగుతున్న సముద్ర మట్టం తీరప్రాంతాలపై ప్రభావం పై బీద మస్తాన్ రావు రాజ్యసభలో గురువారం ప్రపంచ వ్యాప్తంగా సముద్ర మట్టాలు పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉన్న కొన్ని దేశాలలో భారతదేశం ఒకటని ప్రభుత్వానికి తెలియదా తద్వారా వరదలుపెరిగే ప్రమాదం ఉందా అలాఅయితే, అటువంటి ప్రభావాలను తగ్గించడానికి మంత్రిత్వ శాఖ తీసుకున్న చర్యలు రెండవ పొడవైన తీరప్రాంతాన్ని కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు అదనపు హాని కలిగించే వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా మంత్రిత్వ శాఖ తీసుకున్న చర్యలు వరదలు తుఫానుల వంటి ప్రధాన విపత్తులపై రియల్ టైం సమాచారాన్ని పొందేందుకు అంతరిక్ష సాంకేతికతను ఉపయోగించడం వంటి జాతీయ ప్రాజెక్టులలో పెట్టుబడి పెట్టడానికి ప్రభుత్వ ప్రణాళిక దాని వివరాలుపై ప్రశ్నించారుదీనికి కేంద్ర ఎర్త్ సైన్సెస్ మంత్రి కిరణ్ రిజిజు సమాధానమిచారు. మన వద్ద దీర్ఘకాలిక డేటా లేనందున ఈ ప్రదేశాలలో సముద్ర మట్టంపెరుగుదలరేటువాతావరణంలో మార్పులతో వేరు చేయలేమని తెలిపారు. నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ ఆధారిత డిజిటల్ అట్లాస్ అంటే నేషనల్ షోర్‌లైన్ అట్లాస్ సిస్టమ్ అభివృద్ధి చేసిందని, దీనిలో తీరరేఖ మారుతుంది, కోత, అక్రెషన్ హాట్‌స్పాట్‌లు క్రమాను గతంగా గుర్తించబడ్డాయని మరియు ఈ సమాచారం తీరప్రాంత రాష్ట్రాలకు ఉపశమన కార్యకలాపాల కోసం అందించ బడుతుందని, తీరప్రాంతంతో పనిచేస్తుందని, తీర ప్రాంత రాష్ట్రాలకు తగిన విధంగా తీర ప్రాంతాన్ని పరిరక్షణకు డిజైన్లు రూపొందించి వాతావరణ ప్రభావాల ద్వారా కలిగే నష్టాలను తగ్గిస్తున్నదని తెలిపారు.నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ సాటిలైట్ ఆధారంగా రూపొందించబడిన తీర ప్రాంత సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్ తీరంలోని వివిధ ప్రాంతాలలో 28.7% కోతకు గురవుతున్నదని, 21.7% స్థిరంగా ఉన్నదని 49.6% పెరిగినదని తెలియజేశారు. జాతీయప్రాజెక్టులు రియల్టైం సమాచారాన్ని పొందేందుకు అంతరిక్ష సాంకేతికతను ఉపయోగిస్తూ వరదలు తుఫానుల వంటి పెద్ద విపత్తుల సమాచారం క్రోడీకరిస్తున్నాయని చెప్పారు.

పంచాయతీలలో నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలం లోని 3పంచాయతీ లు,జోరెపల్లి, గిలకపాడు, గోనుపల్లి పంచాయతీ లోని 3 వార్డు లకు ఈనెల 8 వతేది నోటిఫి కేషన్ 8వతేది నుండి 10వతేది వరకు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది 10 తేది చివరి రోజున గోనుపల్లి 12 వ వార్డు కు ఒక్క నామినేషన్ రావ డంతో ఏకగ్రీవంగా ఎస్ టి గిల కా అదేమ్మ నిలించిందని ఎన్నిక ల అధికారి గా పంచాయతీరాజ్ జె యి వాసు.భోజ్జన పల్లిలో 8 వ వార్డు కి 3 నామినేషన్లు దాఖ లు అయినాయని ఎన్నికల అధికారిగా మండల వ్యవసా య అధికారి సోమసుందరం. గిలకపాడు 3 వ వార్డు కి 4 నామినేషన్లు దాఖలు అయినా యని ఎన్నికల ఆధికారిగా ఆర్ డబ్లూ ఎస్ ఏఈ అంజనేయు లు నిర్వ హించడం జరిగిందని, నామినేషన్ ఉపసంహరణ ఈనెల 14 వతేది 3గంటల లోపు, ఈనె ల 19 వతెది ఎన్నికలు జరుగుతాయని రాపూరు మండల ఎంపిడిఓ అప్పాజి తెలిపారు.

చెన్నై ఇన్ఫర్మేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో

మెగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు నుంచి చెన్నై ఇన్ఫర్మేషన్ సెంటర్ నెల్లూరులో ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలోకి అడిగేడుతున్న సందర్భంగా చెన్నైలోని మీనాక్షి డెంటల్ హాస్పిటల్ కాలేజ్ వారి సహకారంతో 77వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 13వ తేదీ ఆదివారం నెల్లూరులో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా నెలల పిల్లల మొదలుకొని వయోవృద్ధుల వరకు ముఖ్యంగా గ్రహణ మొర్రి, గ్రహణ సుల, ముఖము వంకర, పెదవుల వంకర, చిరునాలిక చీలిక, దవడలు వంకర, వంటి సమస్యలు కలిగిన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్ చేయడం జరుగుతుంది.అలాగే వారికి అవసరమైన మందులు రానుపోను రవాణా చార్జీలతో పాటు ఆపరేషన్ సమయంలో వారి ఉండటకు గదులు కూడా పూర్తిగా ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెన్నై ఇన్ఫర్మేషన్ సెంటర్ నిర్వాహకులు ఎస్వీ రమేష్ బాబు శుక్రవారం నెల్లూరులో తన చాంబర్లోజరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ శిబిరంలో పేర్లు నమోదు చేయించుకోవాల్సినవారు క్రిందినెంబర్లను 9399999990, 9399999951 సంప్రదించవ లసిందిగా వారు కోరారు ఈ సమావేశంలో డాక్టర్ నాగేంద్రప్రసాద్,అనిత తదితరులు పాల్గొన్నారు.

జెమ్స్ స్కూల్లో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణంలోని జెమ్స్ స్కూల్ నందు 76వ స్వతంత్ర దినోత్స వ సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు ఆంధ్ర ప్రగతి గ్రామీ ణ బ్యాంక్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీ లు నిర్వహించటం జరిగిందని పాఠశాల కరస్పాం డెంట్ ము నీంద్రరెడ్డి తెలియజేసారు. ఉత్తమ ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు బ్యాంకు మే నేజర్ శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ శ్రీనివా సులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పిల్లలకు డబ్బులను పొదుపు చేయటం బ్యాంకింగ్ సేవలు గురించి తెలుసుకోవా లన్నారు. జెమ్స్ స్కూల్లో విద్యా ర్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినం దుకు గాను కర స్పాండెంట్ మునీంద్ర రెడ్డికి ఆంధ్ర ప్రగతి బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులుకి ప్రత్యేక ధన్య వాదముల తెలుపుతూ ఘనంగా సత్కరించటం జరిగింది.

ఆమంచి స్వాములను కలసిన జనసేన నేతలు

విశాలాంధ్ర - కావలి : జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ఆమంచి స్వాములు ను నియోజవర్గం జనసేన పార్టీ, కావలి నియోజకవర్గ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. చీరాలలో తన నివాసంలో ఆమంచి స్వాములు ని కలసి, సన్మానం చేసి పార్టీని బలోపేతం చేయడానికి కొన్ని సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. పార్టీ ని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి? అనే దానిపై స్వాములు దిశానిర్దేశం చేశారు. ఏ సమస్య వచ్చినా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి, కావలి నియోజకవర్గ పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షుడు, 14వార్డు అధ్యక్షుడు అలా శ్రీనాథ్, రూరల్ అధ్యక్షులు జి.వెంకీ, కావలి టౌన్ వైస్ ప్రెసిడెంట్ జి. నాగార్జున, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్, కావలి టౌన్ కార్యదర్శి , 21 వార్డు ఇంచార్జి ప్రవీణ్, మురళీ కృష్ణ, తోట శరన్, ఎం.డి. ఆజం, జన సైనికులు పాల్గొన్నారు.

నెల్లూరులో నాలుగున్నరకోట్ల వ్యయంతో భారీ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు జిల్లా చరిత్రలో నాలుగు నెలల కోట్ల వ్యయంతో తొలిసారిగా హ్యాండ్లూమ్ హ్యాండీక్రాప్ ఫన్ ఎగ్జిబిషన్ నో నెల్లూరులోని శ్రీ వేణుగోపాలస్వామి కాలేజీ మైదానంలో ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు ఎం రాజారెడ్డి ఎస్కే బాబులు తెలిపారు. శుక్రవారం ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటివరకు నెల్లూరు ప్రజలు చూడనటువంటి అత్యంత భారీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామని ఈ ఎగ్జిబిషన్లో నెల్లూరు ప్రజలు చూడనటువంటి భారీ సముద్ర నదుల చాపలను ఆరడుగుల ఆర హైమా చేప దీని బరువు 160 కేజీలు, 8 కేజీల స్టింగేరే, సముద్రంలోని ఎలక్ట్రికల్ ఈల్స్, ఫ్లయింగ్ ఫిష్, షార్క్ ఫిష్ లాంటి 2000 నుంచి 3000 వరకు చేపలను అక్వేరియంలో పాటు నాలుగు భూగర్భటెన్నల్ ద్వారా ప్రదర్శిస్తున్నామని వీటి ద్వారా చిన్న పిల్లలకు వినోదం విజ్ఞానంతో పాటు 100 షాపింగ్ స్టాల్స్ 40 కి పైగా ఫుడ్ స్టాల్స్ లతో 11 ఎకరములలో ఈ ఎగ్జిబిషన్ను 80 రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది రాష్ట్రంలో ఇటువంటి ఎగ్జిబిషన్ ప్రారంభించడం ఇదే తొలిసారి అని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం నాడు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ ఈ ఎగ్జిబిషన్ ని ప్రారంభిస్తారని ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ తిలకించేందుకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు రావాలని ఇక్కడ వాహనాల పార్కింగ్ కానీ ఇటువంటి ఇబ్బందులు లేవని అన్ని వసతులు ఏర్పాటు చేయడం వర్షం వచ్చినా దానికి తగినట్టుగా ఏర్పాట్లు కూడా చేశామని ఎగ్జిబిషన్ నిర్వాహకులు తెలిపారు

ఆర్టీసీ డిపో బస్టాండ్ లోని ఖాళీ స్థలంలో వ్యాపారం చెసుకోనుటకు

సీల్డ్ టెండర్లు ఆహ్వానం:డిఎం

విశాలాంధ్ర:రాపూరు:రాపూరు లోని ఏపీఎస్ ఆర్టీసి డిపో బ స్టాండ్ లోపల గల ఖాళీ స్థలం లో వ్యాపరం చెసుకోనుట కు వ్యాపరం నుండి సీల్డ్ టెండర్లు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తెలి యజెయడ మైనది,ఖాళీ స్థలం 03,ఖాళీ స్థలం 39,ఖాళీ స్థలం 39 ఖాళీ స్థలాలకు టెండర్ వేసేందుకు టెండర్ ఫారాలు డిపో మేనేజర్ కార్యాలయం నందు ఈ నెల 9 వ తేది నుండి 22 తేది వరకు అన్ని పనిదిన ములలో ఉదయం10.30 గంటీ లోనుండి సాయంత్రం 5 గంటీ వరకు అమ్మబడును ఫారం బక్కోక్క టి రూ 295/- లు అని ఉత్సాహం వున్న వ్యాపారస్తు లు సీల్డ్ కవర్ టెండర్లు వెసు కోవాలని డిపో మేనేజర్ వై.అని ల్ కుమార్ తెలియజెసారు.